

ప్రదర్శనలో చిన్నారి



కొబ్బరిబోండాతో కళాకృతులు

# ఇకెబెనా..!

- వ్యర్థాలతో అందమైన కళాకృతులు తీర్చిదిద్దిన చిన్నారులు
- సప్తపర్ణిలో నేటి సాయంత్రం వరకూ కొనసాగనున్న ప్రదర్శన

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** అందమైన పూలు, ఆకులు, కళాత్మక వస్తువులతో చేసే జపనీస్ అలంకరణ కళ ఇకెబెనా. ఈ కళతో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పిస్తూనే, రేపటి తరపు సృజనాత్మకతను సైతం ప్రదర్శించేలా అవకాశం కల్పిస్తూ నగరానికి చెందిన ఇకెబెనా కళాకారిణి, ఒహరా స్కూల్ సబ్‌గ్రాండ్ మాస్టర్ ఒహియు రేఖా రెడ్డి ఓ వర్క్‌షాప్‌ను చిన్నారుల కోసం నిర్వహించారు. ఈ చిన్నారులు తమ ఇళ్లలోని వ్యర్థాలతో తీర్చిదిద్దిన కళాకృతులను ఎకోబెనా శీర్షికన బంజారాహిల్స్‌లోని సప్తపర్ణిలో ప్రదర్శిస్తున్నారు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ ప్రదర్శన ప్రారంభోత్సవంలో చెన్నైలోని జపాన్‌కాన్సుల్ జనరల్ టాగా మసయుకీ ముఖ్య అతిథిగా హాజరుకాగా ఐపీఎస్ సౌమ్య మిశ్రా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టాగా మసయుకి మాట్లాడుతూ ఈ కార్యక్రమం తనకెంతో స్ఫూర్తినందించిందన్నారు. ప్రదర్శనను తిలకించిన అనంతరం సౌమ్య మిశ్రా మాట్లాడుతూ ఇక్కడ చిన్నారులు చేసిన ఇకెబెనా కాదు ఎకోబెనా చూస్తున్నామన్నారు. చిన్నపిల్లలకు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించేందుకు చేసిన ఈ కార్యక్రమం బాగుందని, దీనిని ప్రోత్సహించాలని సూచించారు. రేఖారెడ్డి మాట్లాడుతూ ఎకోబెనా అంటూ పిల్లల చేత ఈ కార్యక్రమం చేశాం. ఐదు నుంచి 12 ఏళ్ల పిల్లల కోసం ఇటీవల వర్క్‌షాప్ చేసి ఈ ఎగ్జిబిషన్ చేశాం. దీనిలో ఫ్లిప్‌సైడ్ వర్క్‌స్పేస్‌కు చెందిన న్యూరో డైవర్జెంట్‌తో బాధపడుతున్న పిల్లలు కూడా పాల్గొన్నారు. మన ఇంట్లో పనికి రావనుకున్న వస్తువులతో జపనీస్ శైలి ఇకెబెనా చేశారన్నారు. ఇకెబెనా ద్వారా మనశ్శాంతి, ఆనందం కలుగుతుందన్న రేఖారెడ్డి, పిల్లల్లో పర్యావరణ పరిరక్షణ భావాన్ని పెంపొందించేందుకు ఈ కళనే ఆలంబనగా చేసుకుని వారికి తర్ఫీదునిచ్చామన్నారు. ఈ ప్రదర్శన నేటి సాయంత్రం వరకూ ఉంటుందన్నారు.



ప్రదర్శనలో చిన్నారులతో జపాన్‌కాన్సుల్ జనరల్ టాగా మసయుకీ, ఐపీఎస్ సౌమ్య మిశ్రా

## ఒకరితో ఒకలా.. మరొకరితో ఇంకోలా..!

- రిజిస్ట్రేషన్ల శాఖలో ఉన్నతాధికారుల వివక్ష
- గంటల వ్యవధిలోనే మేడ్చల్ డీఐజీగా మధుసూదన్‌రెడ్డికి పోస్టింగ్
- 10 రోజులు దాటినా కరీంనగర్ డీఐజీగా రవీందర్‌కు అందని ఉత్తర్వులు

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** రిజిస్ట్రేషన్ల శాఖలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు, అధికారులపై ఐజీ స్థాయి ఉన్నతాధికారులు వివక్ష కనబరుస్తున్నారంటూ ఉద్యోగ సంఘాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల వివిధ స్థాయిల్లో ఉద్యోగులు, అధికారుల నియామక ఉత్తర్వులను అమలు చేయడంలో వివక్ష కనబరచడమే కాకుండా, ఆయా ఉత్తర్వులను సదరు వ్యక్తులకు అందించడంలోనూ కమిషనర్ కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తుండడంపై ఉద్యోగ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లా డీఐజీ నియామకంలో అధికారుల వింతవైఖరి గురించి 'ఆరు నెలలు తిరగకుండానే అదే అర్డర్' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపైన రిజిస్ట్రేషన్ వర్గాల్లో తీవ్ర చర్చ జరిగింది. ఆయా నియామకాలపై హైకోర్టులో రిట్ పిటీషన్ ముగియకుండానే ప్రభుత్వం ఈ నెల 10న(గతేడాది ఇచ్చిన ఉత్తర్వుల మాదిరిగానే) జీఓలు జారీచేయడాన్ని ఉద్యోగ సంఘాల నేతలు తప్పుబడుతున్నారు. తాజా ఉత్తర్వుల మేరకు మేడ్చల్ డీఐజీగా మధుసూదన్‌రెడ్డికి గంటల వ్యవధిలో ఆర్డర్స్ కమ్యూనికేట్ చేసిన రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ కార్యాలయం అధికారులు.. పది రోజులు దాటినా కరీంనగర్ డీఐజీగా నియమితులైన రవీందర్‌కు ఉత్తర్వులను ఎందుకు కమ్యూనికేట్ చేయలేదని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులు, అధికారులందరికీ పెద్దదిక్కుగా ఉండాల్సిన ఐజీ స్థాయి ఉన్నతాధికారి, కొందరిపై ప్రేమ, మరికొందరిపై వివక్షను చూపడం సమంజసంగా లేదని ఉద్యోగ సంఘాలు వాపోతున్నాయి.




అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చిన విధంగా ఉర్దూ మీడియం అభ్యర్థుల కోసం మెగా ఉర్దూ డీఎస్సీ పెట్టాలని పలువురు డిమాండ్ చేశారు. లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు

– పంజాగుట్ట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి)



సీఎం రేవంత్‌రెడ్డి దంపతులను కలిసిన అనిల్‌కుమార్ యాదవ్ దంపతులు

## రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కృషి

- రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్

**రాంనగర్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు, నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిసి తాను రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి సన్మానించారు. అనంతరం అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఇరువురి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.




అమీర్‌పేట నుంచి మాదిగల జోడో యాత్ర ప్రారంభిస్తున్న పిడమర్తి రవి

## జనాభా ప్రాతిపదికన మాదిగలకు రిజర్వేషన్లు కల్పించాలి

**అమీర్‌పేట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** జనాభా ప్రాతిపదికన మాదిగలకు వెంటనే కేంద్ర ప్రభుత్వం 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. 'బీజేపీ అంతం-మాదిగల పంతం' అనే నినాదంతో మాదిగల జోడో యాత్రను బుధవారం అమీర్‌పేటలోని సోనాబాయమ్మ టెంపుల్ నుంచి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రిజర్వేషన్లు కల్పించే వరకూ రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కిశోర్, మిరియాల రాజు, మల్లికార్జున్, పరమేష్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న లతామా ఫౌండేషన్ నిర్వాహకులు మాధవీలత

## మేడారంలో ఉచిత వైద్య శిబిరం

**బంజారాహిల్స్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** గిరిజన జాతర మేడారానికి వచ్చే భక్తుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు లతామా ఫౌండేషన్ ముందుకు వచ్చింది. విరించి ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరంతోపాటు నాలుగు అంబులెన్స్‌లు, మందులు, వైద్యులు, పారా మెడికల్ సిబ్బందిని పంపిస్తున్నట్టు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మాధవీలత కొంపెల్ల తెలిపారు. బుధవారం ఆమె బంజారాహిల్స్‌లో అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ లక్షలాది మంది హాజరయ్యే మేడారం జాతరలో భక్తులకు కావాల్సిన వైద్య సేవలను అందించనున్నట్టు చెప్పారు.

## జాతీయ టీటీలో హితేష్‌కు మూడు పతకాలు



హితేష్

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** జాతీయ పారా టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ ప్లేయర్ డి.హితేష్ మూడు పతకాలు కొల్లగొట్టాడు. ఇండోర్‌లో మూడ్రోజులుగా జరుగుతున్న ఈ పోటీల్లో సింగిల్స్‌లో హితేష్ 3-1తో విశ్వ (మహారాష్ట్ర)పై నెగ్గగా, డబుల్స్ హితేష్-కునాల్ జోడీ 3-2తో ప్రసాద్-రవీంద్ర (హరియాణా) ద్వయంపై, మిక్స్‌డ్ డబుల్స్‌లో హితేష్-బేబీ సహానా జోడీ 3-1తో విశ్వ-నతానియా (ఢిల్లీ) ద్వయంపై గెలిపొందింది.

## రేపు హైదరాబాద్ అథ్లెటిక్స్ ట్రయల్స్

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్స్ మీట్ ట్రయల్స్‌ను శుక్రవారం నిజాం కళాశాల గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్టు ఆ సంఘం అధ్యక్షుడు రాజేష్ కుమార్ ప్రకటించారు. బాలబాలికలు, పురుషులు, మహిళలకు విడివిడిగా ఉదయం 6 గంటల నుంచి ట్రయల్స్‌ను జరపనున్నట్టు వెల్లడించారు. అండర్-14, 16, 18, 20 విభాగాలోకల ట్రయల్స్‌ను నిర్వహించనున్నామని రాజేష్ చెప్పారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురికి రిమాండ్

- రూ. 2 లక్షల 15 వేల విలువ చేసే గంజాయి స్వాధీనం

**నిజాంపేట్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** నిజాంపేట్‌లో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను బాలానగర్ ఎస్‌ఓటీ, బాచుపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ. 2లక్షల 15వేల విలువ చేసే 6.4 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సాకు చెందిన రోహిత్ మాచా(19) ఇంటర్ మధ్యలో ఆపేశాడు. కూకట్‌పల్లికి చెందిన భోగి దుర్గాప్రసాద్(21) డ్రైవర్. బొల్లారం ప్రాంతం యాప్రాల్‌కు చెందిన పర్‌దేమ్ ఓమేష్‌తోపాటు రోహిత్ మాచా, దుర్గాప్రసాద్ కలిసి ఒడిస్సా నుంచి గంజాయి తెప్పించుకొని నిజాంపేట్‌లోని గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో రోజు వారి కూలీలకు, విద్యార్థులకు విక్రయిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్‌ఓటీ పోలీసులు బాచుపల్లి పోలీసుల సహకారంతో వీరిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు.



గంజాయితో నిందితులు

# తెలంగాణ గ్రంథాలయోద్యమ సారథి వట్టికోట

- వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణ ప్రాంతంలో గ్రంథాలయోద్యమాన్ని నడిపించి, ప్రజలను తన అక్షరానికి పదును పెట్టడం ద్వారా చైతన్యపరిచిన గ్రంథాలయోద్యమ నాయకుడు వట్టికోట ఆళ్వారుస్వామి అని వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ అన్నారు. తెలంగాణ ప్రజాసాహిత్యకులు, రచయిత, ఉద్యమకర్త వట్టికోట ఆళ్వారుస్వామి వర్ధంతిని పురస్కరించుకుని డా.బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బుధవారం స్మారకోపన్యాసం నిర్వహించారు. 'వట్టికోట ఆళ్వార్‌స్వామి-గ్రంథాలయోద్యమం' అనే అంశంపై మాట్లాడుతూ తెలంగాణ జాగృతి కోసం తెలంగాణ మట్టిగడ్డపై పోరు విత్తనాలు చల్లి ఉద్యమ సుమాలను పూయించిన సాహిత్య ఉద్యమ రైతు వట్టికోట అని అన్నారు. తెలంగాణ భాషకు, యాసకు పెద్దపీట వేసిన సాహిత్య మేరు నగధీరుడని ఆయన కొనియాడారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కె.సీతారామారావు మాట్లాడుతూ తెలంగాణ సాహితీ సరస్వతి కన్న మరో అక్షరం వట్టికోట అన్నారు. తెలంగాణ ప్రజల జీవితాన్ని పోరాటతత్వాన్ని, సంస్కృతిని నరనరాన జీర్ణించుకుని గ్రంథపఠనం ద్వారా లోకజ్ఞానం కలుగుతుందని సమాజాన్ని అర్థం చేసుకొని చైతన్య పరచవచ్చని ఊరూరా గ్రంథాలయ ఉద్యమాన్ని నిర్వహించి ప్రజా చైతన్యానికి బాటలువేసిన ప్రముఖ సాహిత్య దిగ్గజం వట్టికోట అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.ఎ.వి.ఆర్.ఎన్.రెడ్డి, సామాజిక శాస్త్రాల డీన్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, విశ్వవిద్యాలయ లైబ్రరీ ఇన్‌చార్జి డా.ఎన్.రజని, పలు విభాగాల అధిపతులు, డీన్స్, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.



స్మారకోపన్యాసంలో వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, వర్సిటీ వీసీ ప్రొ.సీతారామారావు

# ఆధునిక టెక్నాలజీతో షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్

- కిమ్స్-సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గురవారెడ్డి

**హైదరాబాద్‌సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** ఆధునిక బ్లూప్రింట్ టెక్నాలజీతో షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ చేయొచ్చని కిమ్స్-సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గురవారెడ్డి అన్నారు. మధుమేహం, అర్థరైటిస్‌తో భుజం నొప్పుల కేసులు అధికమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో అధునాతన పద్ధతుల గురించి సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో బుధవారం కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎండీ డాక్టర్ గురవారెడ్డి, నిర్వహణ కార్యదర్శి, షోల్డర్ సర్జన్ డాక్టర్ బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో అధునాతన విధానాలు, టెక్నాలజీ, ఇంప్లాంట్స్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ తుంటి, మోకాలి నొప్పుల తర్వాత భుజం నొప్పుల కేసులు ఎక్కువగా పెరుగుతున్నాయన్నారు. భుజం నొప్పులకు ముందుగా మందులు ఇస్తామని, తగ్గకపోతే మార్పిడి చేయాల్సిన అవసరం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతీ బోన్ జాయింట్లకు ఇబ్బంది కలిగితే మార్పిడి చేసే సదుపాయం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కల్పిస్తుందన్నారు. షోల్డర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయడంలో ఏసియాలో సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ రెండో స్థానంలో ఉందన్నారు. త్రిడీ ప్రింటింగ్ టెక్నాలజీ ద్వారా ముందుగానే అవసరమైన ఆకారం బ్లూప్రింట్ టెక్నాలజీతో సర్జరీని సులువుగా చేయొచ్చన్నారు. షోల్డర్ సర్జన్ డాక్టర్ బి.చంద్రశేఖర్, డాక్టర్ అనూప్‌రెడ్డిలు మాట్లాడుతూ షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ గురించి ప్రజల్లో అవగాహన తక్కువగా ఉందన్నారు. బ్లూప్రింట్ టెక్నాలజీ అనే సర్జరీ ప్లానింగ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఆపరేషన్ చేయడం కంటే ముందుగానే ఆ పేషెంట్‌కు ఏ రకమైన జాయింట్, ఏ సైజ్ జాయింట్, ఏ పొజిషన్‌లో అమర్చాలనేది ముందుగానే బ్లూ ప్రింట్ తయారుచేస్తారని చెప్పారు. షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌ను పదిహేనేళ్లుగా తమ ఆస్పత్రిలో చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆధునిక టెక్నాలజీ గురించి ప్రఖ్యాత షోల్డర్ సర్జన్ డాక్టర్ జీన్ గ్రిమ్బెర్గ్ వివరించారు. ఈ సదస్సులో సుమారు వంద మంది ఆర్థోపెడిక్ సర్జన్లకు శిక్షణ ఇచ్చారు.



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ గురవారెడ్డి

# కళ్లకు గంతలు కట్టుకుని అయోధ్యకు మోటార్ సైకిల్ యాత్ర

- మార్గమధ్యలో మ్యాజిక్ ప్రదర్శనలు




మోటార్ సైకిల్ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మెజీషియన్లు మారుతి జోషి, రామకృష్ణ, సంతోష్ రంగనాయక్

**పంజాగుట్ట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** దేశంలోనే మొదటిసారిగా నగరానికి చెందిన ఇద్దరు మెజీషియన్లు వినూత్నంగా కళ్లకు గంతలు కట్టుకుని దివ్య సాకేతం నుంచి అయోధ్య వరకు 1,600 కిలోమీటర్లు మోటార్ సైకిల్ యాత్ర చేపడుతున్నారు. మార్గమధ్యలో మ్యాజిక్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మెజీషియన్లు మారుతి జోషి, రామకృష్ణ, ఆధ్యాత్మికవేత్త సంతోష్ రంగనాయక్‌తో కలిసి మోటార్ సైకిల్ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23న నగర శివారు ముచ్చింతల్‌లోని దివ్య సాకేతంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి ఈ యాత్రను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రతీ రోజు 200 కిలోమీటర్లు కళ్లకు గంతలు కట్టుకుని మోటార్ సైకిల్ నడుపుతామని, రాత్రి సమయంలో ఆయా ప్రాంతాల్లో సేద తీరి ఉదయం మళ్లీ యాత్రను ప్రారంభిస్తామని తెలిపారు. యాత్ర మధ్యలోనూ, రాత్రి విడిది చేసే సమయాల్లోనూ మ్యాజిక్ ప్రదర్శనలు ఇస్తామన్నారు. వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. యాత్రకు అనువుగా రెండు స్ప్లెండర్ వాహనాలు సిద్ధం చేశామని, తమ వెనకాల మరో ఫోర్ వీలర్ వాహనంలో మ్యాజిక్ సామగ్రి, ఇతర పరికరాలు వస్తాయని తెలిపారు. కామారెడ్డి, ఆదిలాబాద్, నాగపూర్, లకన్‌గావ్(మహారాష్ట్ర), ప్రయాగ్‌రాజ్, కాశీ మీదుగా అయోధ్యకు చేరుకుని బాల రాముడ్ని దర్శించుకుంటామని తెలిపారు.

## సమ్మర్ డిమాండ్‌తో 24 గంటలు అలర్ట్

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు
- బంజారాహిల్స్ ఎస్ఈ చంద్రశేఖర్

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** వేసవిలో నమోదయ్యే విద్యుత్ డిమాండ్ నేపథ్యంలో 24 గంటలు సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని బంజారాహిల్స్ ఎస్ఈ చంద్రశేఖర్ ఆదేశించారు. సమ్మర్ డిమాండ్, విద్యుత్ అంతరాయాలపై డీఈ, ఏడీఈ, ఏఈలతో బుధవారం సమీక్ష నిర్వహించారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, అలక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఎఫ్ఓసీ, ఆపరేషన్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, వేసవిలో డిమాండ్ ఏ స్థాయిలో పెరిగినా అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సరఫరాలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తినా ఫ్యూజ్‌ఆఫ్‌కాల్ నెంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

### ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబర్లు

- బంజారాహిల్స్-9490619700
- ఫిల్మ్‌నగర్ -9490619704
- మినిస్టర్ క్వార్టర్స్- 83339 23731
- ఎస్‌కేనగర్-9490619710
- అమీర్‌పేట- 83339 23728/83339 23729
- యూసుఫ్‌గూడ-9490619708/9490619709
- జూబ్లీ హిల్స్-9490619702
- మాదాపూర్-9490619706/ 040-23431358

## టీఎస్ రెడ్కో పీడీ బదిలీని నిలిపేయాలి

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** టీఎస్ రెడ్కోలో ప్రాజెక్ట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి బదిలీని నిలిపేయాలని కోరుతూ ఆల్ ఇండియా రెన్యుబుల్ ఎనర్జీ ఎంటర్ ప్రెన్యూర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. అకస్మాత్తుగా ఆయనను బదిలీ చేయడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 16 కోట్ల సబ్సిడీ నిధులు జాప్యం అవుతున్నాయన్నారు. ఎంఎన్ఆర్ఈలో రెండేళ్లుగా నిలిచిన రూ. 16 కోట్ల సబ్సిడీ నిధులు ఇప్పించాలని ఉప ముఖ్యమంత్రిని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చారుగుండ్ల భవానీసురేష్, ఇంద్రసేనరెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనాథ్‌రెడ్డి కోరారు.



ప్రదర్శనలో ఉత్పత్తులను తిలకిస్తున్న రమారాజమౌళి

## హస్తకళలకు గుర్తింపు ఉండాలి

- రమారాజమౌళి

**బంజారాహిల్స్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** సంప్రదాయకమైన హస్తకళలకు గుర్తింపు ఉండాల్సిన అవసరం ఉందని ప్రముఖ డిజైనర్, దర్శకుడు రాజమౌళి సతీమణి రమారాజమౌళి అన్నారు. హ్యాండ్ క్రాఫ్ట్ కళాకారులకు చేయూతనిచ్చేందుకు బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12లోని సీసీటీ స్పేసెస్‌లో నాలుగు రోజుల విశిష్ట కళాకారుల ప్రదర్శన తారాషా క్రాఫ్ట్ ఎగ్జిబిట్‌ను ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమారాజమౌళి మాట్లాడుతూ భారతదేశం అంతటా విభిన్న నేపథ్యాల నుంచి వచ్చిన 20 మందికి పైగా ప్రతిభావంతులైన కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులు ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టైటాన్ చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



మందులను స్వాధీనం చేసుకున్న అధికారులు

## లేబుల్స్ మార్చి దందా

- అధిక ధరకు మందుల విక్రయం
- రెండుచోట్ల అధికారుల దాడి.. స్వాధీనం

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** లేబుల్స్ మార్చి ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు మందులు విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఔషధ నియంత్రణ సంస్థ అధికారులు గ్రేటర్‌లో రెండుచోట్ల దాడులు చేసి మందులు స్వాధీనం చేసుకున్నారు. ఔషధ నియంత్రణ సంస్థ డైరెక్టర్ జనరల్ కమలాసన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడలో ఓ సంస్థ మెరోపినం 1000 ఇంజెక్షన్ ఒక గ్రామ్ వయల్ ధర ఎంఆర్‌పీ, జీఎస్టీ కలిపి రూ. 1,067కు విక్రయించాల్సి ఉండగా రూ. 3,500కు అమ్ముతోంది. హయత్‌నగర్‌లో ఇట్రాజోల్ 200 గ్రాముల క్యాప్సూల్స్ ధర ఎంఆర్‌పీ, జీఎస్టీతో కలిపి పది క్యాప్సూల్స్ రూ. 24.77 ఉండగా.. రూ. 37.5కు విక్రయిస్తున్నారు. దాడుల్లో అసిస్టెంట్ డైరెక్టర్ రాజమౌళి, అంజుమా అబిద, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు వివేకానందరెడ్డి, సంతోష్, అజయ్, రాజు పాల్గొన్నారు.

## హోంగార్డుపై దాడి చేసిన వ్యక్తికి రిమాండ్

**యుసుఫ్‌గూడ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** విధుల్లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్న హోంగార్డుపై దాడి చేసిన వ్యక్తిని మధురానగర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేట చౌరస్తాలో ఎస్ఆర్‌నగర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు సోమవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారు. అటుగా ద్విచక్రవాహనంపై ఇద్దరు యువకులు వచ్చారు. వారిని ఆపి తనిఖీ చేయగా వాహనం నడుపుతున్న నరేష్ మద్యం తాగి ఉండడంతో అతడిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు. కాగా, వెనక కూర్చున్న అతడి స్నేహితుడు ప్రవీణ్ వాహనాన్ని ఇవ్వాలని కోరాడు. సీజ్ చేశామని కోర్టు ద్వారా తీసుకోవాలని పోలీసులు తెలిపారు. దీంతో ప్రవీణ్ హడావిడి చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న హోంగార్డుపై దాడి చేశాడు. అతడిని అదుపులోకి తీసుకున్న మధురానగర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## ఆన్‌లైన్‌లో సట్టా ఆడుతున్న వ్యక్తి అరెస్ట్

**యుసుఫ్‌గూడ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** ఆన్‌లైన్‌లో సట్టా ఆడుతున్న వ్యక్తిని మధురానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెహ్మత్‌నగర్‌కు చెందిన ఓ పండ్ల వ్యాపారి తరచూ రెహ్మత్‌నగర్ చౌరస్తాలో సట్టా నిర్వహిస్తున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు నిఘా పెట్టి సట్టా నిర్వహిస్తున్న నీలకంఠను అరెస్ట్ చేశారు. అతడి నుంచి రూ.8 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

## దారి కాచి కత్తితో దాడి

**బంజారాహిల్స్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులను ఆపి కత్తితో దాడి చేసిన అగంతకులు పారిపోయారు. బంజారాహిల్స్‌లో నివాసముండే సయ్యద్ సమీర్ బోరబండ ఎస్ఆర్ఆర్ పురం సైట్-3లో కార్ డెకార్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 20న తన స్నేహితుడు సుభాష్‌తో కలిసి ద్విచక్రవాహనంపై బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.3 షౌకత్‌నగర్ వైపు వచ్చాడు. మార్గమధ్యలో కొంతమంది అడ్డుకొని కత్తితో సమీర్‌పై దాడి చేసి పారిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో సమీర్‌ను స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి దంపతులను కలిసిన అనిల్‌కుమార్ యాదవ్ దంపతులు

## రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కృషి

### - రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్

రాంనగర్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు, నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్‌యాదవ్ అన్నారు. ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తాను రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ధ్రువీకరణ పత్రాన్ని సీఎంకు అందజేసి సన్మానించారు. అనంతరం అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టత కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం సతీమణి, అనిల్‌కుమార్ యాదవ్ సతీమణి, ఇద్దరు కుమారులు పాల్గొన్నారు.



అమీర్‌పేట నుంచి మాదిగల జోడో యాత్ర ప్రారంభిస్తున్న పిడమర్తి రవి

## జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

అమీర్‌పేట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన మాదిగలకు వెంటనే 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. 'బీజేపీ అంతం-మాదిగల పంతం' అనే నినాదంతో మాదిగల జోడో యాత్రను బుధవారం అమీర్‌పేటలోని సోనాబాయమ్మ టెంపుల్ నుంచి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రిజర్వేషన్లు కల్పించే వరకూ రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కిశోర్, మిరియాల రాజు, మల్లికార్జున్, పరమేష్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న సామాజిక వర్కర్లు

## మహనీయుల అవార్డుల ప్రదానోత్సవం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహనీయుల అవార్డు మహోత్సవంలో సావిత్రిబాయి పూలే, స్వామి వివేకానంద, అంబేడ్కర్, సుభాష్ చంద్రబోస్, గద్దర్ అవార్డులను వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక వర్కర్లకు అందజేశారు. అడ్డగుట్ట తుకారాంగేట్‌కు చెందిన రుద్రోజు శివలింగం, పాత రమేష్, తుడి ప్రభాకర్, గుండెల్లి భాగ్యలక్ష్మి, సువర్ణ, శ్యామల, జమున, శోభారాణి, లక్ష్మీప్రవీణ్, పుష్పలత, అనసూర్య, సుమలత, తానీషా, శంకరయ్య, రాంబాబు, మల్లేష్, రవి, చంద్రమౌళి, సరిత, రమేష్‌లకు అవార్డులను సంస్థ చైర్మన్ శ్రీనివాస్ ప్రదానం చేశారు.

## సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దాలి : బీజేపీ



మధుకర్ నాయక్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): బొల్లారంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడానికి నిధులు మంజూరు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనంజయ చారి, పరశురామ్‌లు సీఈఓ మధుకర్ నాయక్‌ను బోర్డ్ కార్యాలయంలో కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సీఎం స్పెషల్ అధికారి అజిత్‌రెడ్డి ద్వారా సీఈఓ మధుకర్ నాయక్ సీఎంను కలిశారని ధనంజయచారి తెలిపారు. అదేవిధంగా సీఎం హెల్త్ సెక్రటరీని హాస్పిటల్ పరిశీలించి, ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా తీర్చిదిద్దడానికి కావాల్సిన వైద్య పరికరాల ఏర్పాటుకు, సిబ్బంది నియామకానికి నిధులు మంజూరు కోసం అంచనా వేయాలని హెల్త్‌సెక్రటరీకి సూచించారని అన్నారు. త్వరలోనే ఆస్పత్రిలో డయాలిసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తామని సీఈఓ హామీ ఇచ్చారని ధనంజయ చారి తెలిపారు.

## జాతీయ టీటీలో హితేష్‌కు 3 పతకాలు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ పారా టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ ప్లేయర్ డి.హితేష్ మూడు పతకాలు కొల్లగొట్టాడు. ఇండోర్‌లో మూడ్రోజులుగా జరుగుతున్న ఈ పోటీల్లో సింగిల్స్‌లో హితేష్ 3-1తో విశ్వ (మహారాష్ట్ర)పై నెగ్గగా, డబుల్స్ హితేష్-కునాల్ జోడీ 3-2తో ప్రసాద్-రవీంద్ర (హరియాణా) ద్వయంపై, మిక్స్‌డ్ డబుల్స్‌లో హితేష్-బేబీ సహనా జోడీ 3-1తో విశ్వ-నతానియా (ఢిల్లీ) ద్వయంపై గెలిపొందింది.

## రేపు హైదరాబాద్ అథ్లెటిక్స్ ట్రయల్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్స్ మీట్ ట్రయల్స్‌ను శుక్రవారం నిజాం కళాశాల గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్టు ఆ సంఘం అధ్యక్షుడు రాజేష్ కుమార్ ప్రకటించారు. బాలబాలికలు, పురుషులు, మహిళలకు విడివిడిగా ఉదయం 6 గంటల నుంచి ట్రయల్స్‌ను జరపనున్నట్టు వెల్లడించారు. అండర్-14, 16, 18, 20 విభాగాలోకల ట్రయల్స్‌ను నిర్వహించనున్నామని రాజేష్ చెప్పారు.

## భార్య సెల్‌ఫోన్, మంగళసూత్రంతో భర్త అదృశ్యం

**బర్కత్‌పుర, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** పని చేయకుండా జులాయిగా తిరుగుతున్న ఓ భర్త తన భార్య సెల్‌ఫోన్, మంగళసూత్రం తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఈ సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరానగర్‌లో నివాసముంటున్న అమిత్‌రాయ్ కుమారుడు అర్జున్‌రాయ్(33)కి వి.స్వాతితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. ప్రస్తుతం పని లేకుండా జులాయిగా తిరుగుతున్నాడు. ఏదైనా పని చేయమని ఇంట్లో ఒత్తిడి చేస్తుండడంతో భార్య స్వాతి సెల్‌ఫోన్, మంగళసూత్రం తస్కరించి బుధవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీనిపై స్వాతి కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

# ఆధునిక బ్లూప్రింట్ టెక్నాలజీతో షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్

కిమ్స్ - సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గురవారెడ్డి



సదస్సులో పాల్గొన్న గురవారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు

హైదరాబాద్‌సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆధునిక బ్లూప్రింట్ టెక్నాలజీతో షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ చేయొచ్చని కిమ్స్ - సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గురవారెడ్డి తెలిపారు. మధుమేహం, ఆర్థరైటిస్‌తో భుజం నొప్పుల కేసులు అధికమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో అధునాతన పద్ధతుల గురించి సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో బుధవారం కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎండీ డాక్టర్ గురవారెడ్డి, నిర్వహణ కార్యదర్శి, షోల్డర్ సర్జన్ డాక్టర్ బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో అధునాతన విధానాలు, టెక్నాలజీ, ఇంప్లాంట్స్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ తుంటి, మోకాలి నొప్పుల తర్వాత భుజం నొప్పుల కేసులు ఎక్కువగా పెరుగుతున్నాయని వివరించారు. భుజం నొప్పులకు ముందుగా మందులు ఇస్తామని, తగ్గకపోతే మార్పిడి చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రతి బోన్ జాయింట్లకు ఇబ్బంది కలిగితే మార్పిడి చేసే సదుపాయం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కల్పిస్తుందన్నారు. షోల్డర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయడంలో ఏసియాలో సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ రెండో స్థానంలో ఉందన్నారు. త్రిడీ ప్రింటింగ్ టెక్నాలజీ ద్వారా ముందుగానే అవసరమైన ఆకారం బ్లూప్రింట్ టెక్నాలజీ సర్జరీని సులువుగా చేయొచ్చన్నారు. షోల్డర్ సర్జన్ డాక్టర్ బి.చంద్రశేఖర్, డాక్టర్ అనూప్‌రెడ్డిలు మాట్లాడుతూ షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ గురించి ప్రజల్లో అవగాహన తక్కువగా ఉందని వివరించారు. బ్లూప్రింట్ టెక్నాలజీ అనే సర్జరీ ప్లానింగ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఆపరేషన్ చేయడం కంటే ముందుగానే ఆ పేషెంట్‌కు ఏ రకమైన జాయింట్, ఏ సైజ్ జాయింట్, ఏ పొజిషన్‌లో అమర్చాలనేది ముందుగానే బ్లూ ప్రింట్ తయారుచేస్తారని చెప్పారు. షోల్డర్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌ను పదిహేనేళ్లుగా తమ ఆస్పత్రిలో చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆధునిక టెక్నాలజీ గురించి ప్రఖ్యాత షోల్డర్ సర్జన్ డాక్టర్ జీన్ గ్రిమ్బెర్గ్ వివరించారు. ఈ సదస్సులో భాగంగా సుమారు వంద మంది ఆర్థోపెడిక్ సర్జన్లకు శిక్షణ ఇచ్చారు.

# హైడ్రోథెరపీ యూనిట్ నూతన భవనానికి శంకుస్థాపన





హైడ్రోథెరపీ యూనిట్ నూతన భవనానికి వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేస్తున్న కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్

బోయినపల్లి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెక్చువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఈపీఐడీ) సికింద్రాబాద్, కర్ణాటక, రాజనంద్గావ్, ఛత్తీస్‌ఘడ్‌లలో హైడ్రోథెరపీ యూనిట్ల నూతన భవనాల నిర్మాణం కోసం కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్ బుధవారం వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కేంద్రాలు ప్రారంభమైనప్పటి నుంచి సొంత భవనాలు లేకపోవడంతో ఎక్కువ మంది దివ్యాంగులు లబ్ధి పొందలేకపోతున్నారని తెలిపారు. దీంతో కర్ణాటకలోని వడ్నిహళ్లి, దావణగెరె, ఛత్తీస్‌ఘడ్‌లోని రాకుర్బోలా, రాజానంద్ గావ్‌లో (ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన స్థలంలో) కొత్త భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కొత్తభవనం 5216.10 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మూడు అంతస్తులలో అత్యాధునిక సౌకర్యాలతో కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్నామన్నారు. ఎన్ఐఈపీఐడీ, హన్స్ ఫౌండేషన్ సంయుక్త సహకారంతో సికింద్రాబాద్‌లోని మనోవికాస్ నగర్‌లోని ఎన్ఐఈపీఐడీ ప్రాంగణంలో హైడ్రోథెరపీ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బీవీ.రామ్‌కుమార్, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకరితో ఒకలా.. మరొకరితో ఇంకోలా..!

- రిజిస్ట్రేషన్ల శాఖలో ఉన్నతాధికారుల వివక్ష
- గంటల వ్యవధిలోనే మేడ్చల్ డీఐజీగా మధుసూదన్‌రెడ్డికి పోస్టింగ్
- 10రోజులు దాటినా కరీంనగర్ డీఐజీగా రవీందర్‌కు అందని ఉత్తర్వులు!

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ల శాఖలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు, అధికారులపై ఐజీ స్థాయి ఉన్నతాధికారులు వివక్ష కనబరుస్తున్నారంటూ ఉద్యోగ సంఘాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల వివిధ స్థాయిల్లో ఉద్యోగులు, అధికారుల నియామక ఉత్తర్వులను అమలు చేయడంలో వివక్ష కనబరచడమే కాకుండా, ఆయా ఉత్తర్వులను సదరు వ్యక్తులకు అందించడంలోనూ కమిషనర్ కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తుండడంపై ఉద్యోగ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లా డీఐజీ నియామకంలో అధికారుల వింతవైఖరి గురించి 'ఆరు నెలలు తిరక్కుండానే అదే ఆర్డర్' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై రిజిస్ట్రేషన్ వర్గాల్లో తీవ్రంగా చర్చ జరిగింది. ఆయా నియామకాలపై హైకోర్టులో రిట్ పిటీషన్ ముగియకుండానే ప్రభుత్వం ఈనెల 10న (గతేడాది ఇచ్చిన ఉత్తర్వుల మాదిరిగానే) జీఓలు జారీచేయడాన్ని ఉద్యోగ సంఘాల నేతలు తప్పుపడుతున్నారు. తాజా ఉత్తర్వుల మేరకు మేడ్చల్ డీఐజీగా మధుసూదన్‌రెడ్డికి గంటల వ్యవధిలో ఆర్డర్స్ కమ్యూనికేట్ చేసిన రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ కార్యాలయం అధికారులు.. పది రోజులు దాటినా కరీంనగర్ డీఐజీగా నియమితులైన రవీందర్‌కు ఉత్తర్వులను ఎందుకు కమ్యూనికేట్ చేయలేదని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులు, అధికారులందరికీ పెద్దదిక్కుగా ఉండాల్సిన ఐజీ స్థాయి ఉన్నతాధికారి, కొందరిపై ప్రేమ, మరికొందరిపై వివక్షను చూపడం సమంజసంగా లేదని ఉద్యోగ సంఘాలు వాపోతున్నాయి.

# తెలంగాణ గ్రంథాలయోద్యమ సారథి వట్టికోట

**వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్**



స్మారకోపన్యాసంలో వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, వర్సిటీ వీసీ ప్రొ.కె.సీతారామారావు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రాంతంలో గ్రంథాలయోద్యమాన్ని నడిపించి, ప్రజలను తన అక్షరానికి పదును పెట్టడం ద్వారా చైతన్యపరిచిన గ్రంథాలయోద్యమ నాయకుడు వట్టికోట ఆళ్వారుస్వామి అని వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ అన్నారు. తెలంగాణ ప్రజా సాహిత్యకులు, రచయిత, ఉద్యమకర్త వట్టికోట ఆళ్వారుస్వామి వర్ధంతిని పురస్కరించుకుని డా.బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బుధవారం స్మారకోపన్యాసం నిర్వహించారు. 'వట్టికోట ఆళ్వార్ స్వామి- గ్రంథాలయోద్యమం' అనే అంశంపై మాట్లాడుతూ తెలంగాణ జాగృతి కోసం తెలంగాణ మట్టిగడ్డపై పోరు విత్తనాలు జల్లి ఉద్యమ సుమాలను పూయించిన సాహిత్య ఉద్యమ రైతు వట్టికోట అని అన్నారు. తెలంగాణ భాషకు యాసకు పెద్ద పీటవేసిన సాహిత్య మేరు నగధీరుడని ఆయన కొనియాడారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. కె.సీతారామారావు మాట్లాడుతూ తెలంగాణ సాహితీ సరస్వతి కన్న మరో అక్షరం వట్టికోట అన్నారు. తెలంగాణ ప్రజల జీవితాన్ని పోరాట తత్వాన్ని, సంస్కృతిని నరనరాన జీర్ణించుకుని గ్రంథ పఠనం ద్వారా లోకజ్ఞానం కలుగుతుందని సమాజాన్ని అర్థం చేసుకొని చైతన్య పరచవచ్చని ఊరురా గ్రంథాలయ ఉద్యమాన్ని నిర్వహించి ప్రజాచైతన్యానికి బాటలువేసిన ప్రముఖ సాహిత్య దిగ్గజం వట్టికోట అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.ఎ.వి.ఆర్.ఎన్ రెడ్డి, సామాజిక శాస్త్రాల డీన్ ప్రొ.వడ్డానం శ్రీనివాస్, విశ్వవిద్యాలయ లైబ్రరీ ఇన్‌చార్జి డా.ఎన్.రజని, పలు విభాగాల అధిపతులు, డీన్స్, ఉద్యోగ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు బైక్ దొంగల అరెస్టు

**కవాడిగూడ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు యువకులను దోమలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. చోరీ వివరాలను సీఐ డి.శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మహ్మద్ సమీర్(20), షేక్‌అల్తాఫ్(20) మహ్మద్ ఓమేద్(42), శేఖర్ చింతకాయల(36) నలుగురూ కలిసి దోమలగూడలోని అప్పర్ ట్యాంక్‌బండ్ వద్ద గల ఏజీఎస్ బైక్ సర్వీస్ పాయింట్ గ్యారేజీ తాళాలు పగులగొట్టి బైకులు దొంగిలించారు. దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఐ ఎం.వరప్రసాద్, క్రైం బృందం ఖలీల్, వంశీ, ఉదయ్‌లు నలుగురు నిందితులను పట్టుకొని విచారించారు. దోమలగూడ పీఎస్ పరిధిలో ఐదు బైక్‌లను చోరీ చేసినట్లు అంగీకరించినట్లు ఆయన చెప్పారు. దొంగతనం చేసిన వాహనాల విడి భాగాలను స్క్రాబ్ చేసి అమ్మే వారని, వీటి విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నలుగురుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు ఢీకొని పెయింటర్ మృతి

బర్కత్‌పుర, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): చెవిలో ఇయర్‌ఫోన్ పెట్టుకుని పాటలు వింటూ పట్టాల మధ్య నడుచుకుంటూ వెళ్తున్న ఓ పెయింటర్‌ను రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పాతబస్తీ తలాబ్‌కట్టకు చెందిన మహ్మద్ రఫిక్(44) వృత్తిరీత్యా పెయింటర్. బుధవారం ఉప్పుగూడ రైల్వేస్టేషన్ వద్ద చెవిలో ఇయర్‌ఫోన్ పెట్టుకుని పాటలు వింటూ రైలు పట్టాల మధ్యన నడుచుకుంటూ వెళ్తున్నాడు. గూడ్సు రైలు ఢీకొట్టింది. దీంతో రఫిక్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

## చిక్కడపల్లిలో 500 గ్రాముల గంజాయి స్వాధీనం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): గంజాయి సప్లయ్ చేస్తున్నారన్న సమాచారంతో చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య పర్యవేక్షణలో వీ అండ్ టీ కాలనీలో మంగళవారం సాయంత్రం దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులు బాల్‌నగర్‌కు చెందిన సయ్యద్‌ఒమర్(26), అశోక్‌నగర్‌కు చెందిన ఆవుల సాయి తరుణ్(31), రామ్‌నగర్‌కు చెందిన దాసరి శ్రీధర్(22)లను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారి నుంచి 500 గ్రాముల గంజాయి, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

# జీహెచ్‌ఎంసీ, జలమండలి నిర్లక్ష్యం

- తవ్విన రోడ్డుతో వారాసిగూడ ప్రజలకు ఇబ్బందులు
- ఆరు నెలలుగా అవస్థలు ● పట్టించుకోని అధికారులు



వారాసిగూడ పోచమ్మ ఆలయం వీధిలో తవ్విన రోడ్డు

బౌద్ధనగర్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారుల సమన్వయ లోపం వల్ల వారాసిగూడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరు నెలలుగా రోడ్డును తవ్వి, సివరేజీపైపులు వేసి, పనులను అర్ధాంతరంగా వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇళ్లలోకి విపరీతంగా దుమ్ము, ధూళి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాన్‌హోల్స్ లీకేజీలు కాకుండా మురుగు నీరు పొంగి పొర్లకుండా ఆరునెలల క్రితం జలమండలి అధికారులు వారాసిగూడ పోచమ్మ ఆలయం రోడ్డులో సివరేజీ పైపులైన్‌ల కోసం రోడ్డును తవ్వారు. నూతన పైపులైన్‌లను వేశారు. తర్వాత జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారుల సమన్వయ లోపంతో తవ్విన రోడ్డును నిర్లక్ష్యంగా వదిలివేశారు. తవ్విన రోడ్డు నుంచి ఇళ్లలోకి విపరీతంగా దుమ్ము వస్తోందని, కళ్లల్లో పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల నుంచి ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## మానవాళి మనుగడకు కాలుష్యం ముప్పు



మాట్లాడుతున్న చంద్రశేఖర్, యాదయ్య, ప్రతినిధులు

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కాలుష్యం మానవాళి మనుగడకు ముప్పుగా మారుతోందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్, బయోడీజిల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. కంటోన్మెంట్ పికెట్‌లో బుధవారం ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి వారు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలను చైతన్యం చేయడం కోసం మార్చి 31న సికింద్రాబాద్ హరిహరా కళాభవన్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సభలో విద్యావేత్తలు, లాయర్లు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొంటారని తెలిపారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు గందమాల యాదయ్య, ప్రతినిధులు మోత్కూరు మల్లేష్, కేటీ.నర్సింగరావు, సి.అప్పారావు, బి.లక్ష్మణ్‌రావు, ఎం.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

### సికింద్రాబాద్ సివిల్ కోర్టు న్యాయవాది సుభాషిణి



ప్రపంచ సామాజిక న్యాయమూర్తుల దినోత్సవంలో అంబేద్కర్‌నగర్ వాసులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగంలో ఉన్న మహిళ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఎంతో అవసరమని సికింద్రాబాద్ సివిల్ కోర్టు న్యాయవాది సుభాషిణి సూచించారు. ప్రపంచ సామాజిక న్యాయమూర్తుల దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసులు ఉన్నప్పుడు గొప్ప, పేద అనే భేదాలు లేకుండా తప్పు చేసిన వారికి శిక్ష తప్పక పడుతుందన్నారు. చట్టాలపై మహిళలే కాకుండా ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు, సంస్థ కో-ఆర్డినేటర్ సుమతి, ప్రతినిధులు పాల్గొన్నారు.

## 23న మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతపై జాతీయసదస్సు

మారేడుపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లిలోని విజ్ఞాన్ జ్యోతి కళాశాలల డిజిటల్ యుగంలో మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత సాధించడం అనే అంశంపై జాతీయ సదస్సును ఈనెల 23న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా(ఐపీఎస్), అధ్యక్షుడు డి.సురేష్‌బాబు, జీఎస్ జె.శేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ వి.రాజశేఖర్, ప్రముఖులు పాల్గొంటారని వారు తెలిపారు.



పూజలు చేస్తున్న టీఎన్.శ్రీనివాస్ తదితరులు

## ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రసూల్‌పురా గన్‌బజార్‌లోని ముత్యాలమ్మ ఆలయంలో బుధవారం గణపతి, సుబ్రహ్మణ్యం, శివుడు, ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రసూల్‌పురా, గన్‌బజార్, అన్నానగర్, అర్జున్‌నగర్, శ్రీలంకబస్తీ, ఇందిరమ్మనగర్, బాలంరాయి, సీబీఎన్ నగర్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు తరలి వచ్చారు. బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్.శ్రీనివాస్, దేవులపల్లి శ్రీనివాస్, శ్యాంరెడ్డి తదితరులు ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



దక్షిణ కాళీమాత మందిరం నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లాస్యనందిత

## దక్షిణ కాళీమాత మందిరం పనులు ప్రారంభం

బోయినపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోనే మొట్టమొదటి దక్షిణ కాళీమాత మందిరాన్ని సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని సిక్‌విలేజ్ ధోబీఘాట్ వద్ద నిర్మిస్తున్నారు. ఈ పనులను బుధవారం ముఖ్యఅతిథులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత నివేదిత, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు అనితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సాయికుమార్, అశోక్, వెంకట్ రాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు



శివాలయంలో పూజారులతో జంపన ప్రతాప్

బోయినపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, భక్తితోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. బుధవారం బోయినపల్లి పోస్టాఫీస్ సమీపంలోని పురాతన శివాలయంలో శివస్వాములు శివ పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జంపన్న ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టింకుగౌడ్, మల్లేష్ యాదవ్, పలువురు శివస్వాములు పాల్గొన్నారు.



జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డిని తార్నాకలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన సికింద్రాబాద్ నూతన డిప్యూటీ కమిషనర్ సుభాష్

- తార్నాక, ఆంధ్రజ్యోతి